www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



సమ్మక్క సారక్క దేవాలయంలో పూజలు నిర్వహించిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

యాదాద్రి భువనగిరి | శనివారం 10, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 230 | పేజీలు: 08 | వెల: 5/-

# వివాదాలు కాదు.. పరిష్కారమే కోరుకుంటా..

- అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వ నిధులు రావడంలేదు
- రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది
- తెలంగాణకు పంచాయతీలు కాదు.. నీళ్లే కావాలంట!
- తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యూర్, ప్యూర్ పై ఆధారపడి ఉంటుంది.
- రావిర్యాలలో సుజన్ మెడికేర్ తయారీ కేంద్రంను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జనవరి9(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం తుక్కుగూడ. రావిరాల ఈసిటి లో ఉన్నటువంటి సుజెన్ మెడికేర్ తయారు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై సుజెన్ మెడికేర్ తయారు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తుక్కుగూడ మహేశ్వరం నియోజకవర్గం ఒక హైటెక్ సిటీ మాదిరిగా రూపు రేఖలు తీర్చిదిద్దుతుంది అంటే కొన్ని వాణిజ్య సముదాయాలు వస్తుండడం వల్ల అలాగే ఫీచర్ సిటీ రావడం అంటే మా మహేశ్వరం కందుకూర్ , అమన్ గల్ ప్రజలు చేసుకున్న ఒక గొప్ప వరం లాంటిది అని సీఎం రేవంత్ రెడ్డి,తెలిపారు సిటీ పరిధిలో ఏర్పాటు చేసిన తెలంగాణ శాసనసభ స్థానాలు 2047 త్రీ డేస్ సిద్ధం అందులో భాగంగా ప్రభుత్వానికి ప్రణాళిక బద్ధమైన పాలసీలు ఉంటే రాష్ట్రానికి పెట్టుబడిన ఆకర్షించడమే కాకుండా ప్రభుత్వ ప్రణాళికలు ప్రభుత్వ విధానాలు ఉండాలి అని భావించి ఏదో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసి తెలంగాణ స్టేట్ 2100 స్క్వేర్ కిలోమీటర్స్ ఇస్ కాల్డ్ యువర్ ఎకానమీ ఫ్రమ్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గరగా సెకండ్ ఇయర్ ఎండోమెంట్ టూరిజం అండ్ మెడికల్ పాలసీ అంటే మన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,లాంటి మంచి ఎక్స్పోజర్ ఉన్న పార్లమెంట్ సభ్యులు మన ప్రాంతంలో మంచి నాయకుడు ఉన్నాడు పార్టీలకు అతీతంగా ఉన్న మనకు ఇలాంటి పాలసీస్ ని ప్రజా ప్రతినిధులుగా వాళ్ళందరూ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం తో అడ్వాంటేజెస్ రేపటి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంటే సర్వీస్ సెంటర్ గా ఫీవర్ ఏరియాని మ్యానుఫ్యాక్చరింగ్ సెంటర్ గా నే అగ్రికల్చర్ ఎకానమీగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసికమైన ప్రణాళికలను ఆకర్షించడానికి ఈ దేశంలో ఉండే ఇతర నగరాలతో పోటీ పడడం కాదు ప్రపంచంలో ఉండే గొప్ప నగరాలు గొప్ప దేశాలతో ఈ రోజు తెలంగాణ పోటీ పడాలనుకుంటుంది ఈరోజు తెలంగాణలో ఐఎస్పి నర్సరీ యూనివర్సిటీలో తెలంగాణలో ఉంది ప్రారంభించే యూనిట్స్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సంపూర్ణంగా మద్దతు ఇచ్చే ప్రోత్సహించే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులను సరైన సమయంలోనే వాళ్ళకి ఇచ్చే విధంగా రోజు ప్రభుత్వం విధానాలను తీసుకురావడం జరిగింది పెట్టుబడిదారులకు ఒక నమ్మకం విశ్వాసం కల్పించాలని ఆలోచనతోనే వాళ్ళ ప్రోత్సహించాలని ఈ రోజుల్లో దేశంలో ఉత్పత్తి చేసే దాంట్లో 40% ఓన్లీ హైదరాబాద్ నగరం నుంచి ఈరోజు మన కల్పించాలంటే ఆకర్షించాలి ప్రైవేట్ రంగంలోనే ఈరోజు మనము ఒక కమిటీని అపాయింట్ చేసినం తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీలు కూడా తొందర్లోనే తీసుకురాబోతున్నాం స్కూల్స్ ఇవన్నీ కూడా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికల కోసం ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తున్నది అదే విధంగా నిన్నమన్న నేటి వివాదాలకు సంబంధించి పదేపదే చర్చలు జరుగుతున్నాయి నేను పరిష్కారం నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ ప్రయోజనం పొందాలి అని మా ప్రభుత్వం మా పార్టీ భావించడం లేదు రెండు రాష్ట్రాల మధ్యలో ఉండే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది కాబట్టి నీళ్ల విషయంలో వివాదాలు విషయంలో రాజకీయ లబ్ధికోసం ఆలోచన చేయొద్దు రాజకీయాలకు అతీతంగా మనం రోజు ఆలోచన చేసుకొని పరిష్కరించుకోవాలి.

ఈ పరిష్కాలకు ఒక్కటే పరిష్కారము న్యాయస్థానాల దగ్గరను ఇతరుల దగ్గర పోయి పంచాయతీ పెంచుకునే కంటే మనమే కూర్చొని మన సమస్యల్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని కృష్ణా నదిలో ఉన్న మా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కావచ్చు మా ఎస్ఎల్బిసి బీమా నెట్టెంపాడు ప్రాజెక్టులు కావచ్చు ఉమ్మడి రాష్ట్రంలోనే మంజూరైన ప్రాజెక్టులు వీటి అనుమతులకు మీరు అడ్డంకి పెట్టకండి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే మంజూరైన ఈ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అభ్యంతరాలు రావడం వల్ల సి డబ్ల్యూ మాకు రావలసిన బ్యాంకులో నుంచి రుణాలు గాని కేంద్ర ప్రభుత్వం అందించాల్సిన సహాయం గానీ కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇవ్వడానికి అవకాశం ఉన్న ప్రాజెక్టులు మాకు రావడం లేదు దాంట్లోనే మాకు తీరని ఆర్థిక భాగం మీద పడుతుంది మీకేమైనా సమస్యలు ఉంటే కూడా మేము సానుకూలంగా ఆలోచన చేస్తున్న ఈరోజు పవనలలో వచ్చే పరిశ్రమలు సాంకేతిక నైపుణ్యం ఉన్న సిబ్బంది కూడా అవసరం వాళ్ళు అందరూ హైదరాబాదులో నగరంలోనే ఉన్నారు ఆలోచన మాకు లేదు అని పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ తమిళనాడు పక్కనుండే రాష్ట్రాలతో విభేదాలను కోల్పోవడం లేదు పక్కనున్న రాష్ట్రాలతో ఉన్న సమస్యలను చర్చల ద్వారా స్పష్టంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాము ఆ విధంగా సహకరించే ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉండే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వానికి సహకరిస్తున్న కేఎల్ఆర్ మా పార్టీ నాయకులకు ప్రజాప్రతిని ధులకు ఒకరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో : శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. రాష్ట్ర పరిశ్రమల ఐ టీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. టీజీఐఐసి చైర్మన్ నిర్మల్ జంగారెడ్డి. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి. తీగల అనిత హరినాథ్ రెడ్డి. ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్. మల్లారెడ్డి రంగారెడ్డి. కాలే యాదయ్య. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.టీ జి ఐ ఐ సి ఎం డి శశాంక్. ఐ ఎ ఎస్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షహనా వాజ్ ఖాసీం. టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి. సంబంధిత అధికారులు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,






# మున్సి 'పోల్స్'కు బీఆర్ఎస్ రె'ఢీ'

- క్యాడర్, లీడర్లతో కదనానికి 'కారు' కసరత్తు
- మెజారిటీ మున్సిపాలిటీల సాధనకు కేటీఆర్ జిల్లాల పర్యటనలు
- వరుసగా జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 24 నెలల కాంగ్రెస్ మోసం, పాలన వైఫల్యంపై రాష్ట్ర ప్రజానీకం ఆగ్రహం
- రెండు సంవత్సరాలు పట్టణాల్లో ఒక్క రూపాయి కూడా కాంగ్రెస్ ఖర్చు చేయలేదు
- పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలన తిరస్కరించాయి
- పంచాయతీ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికలలో విజయకేతనం ఎగురవేయాలి
- జిల్లాలోని పార్టీ మున్సిపాలిటీ వారీగా పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తున్న కేటీఆర్
- హైదరాబాద్‌లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశం
- నిన్న వరంగల్, రేపు ఖమ్మం నిజామాబాద్ జిల్లాల వారీగా సమావేశం నిర్వహించిన కేటీఆర్

**హైదరాబాద్,జనవరి9(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం మేరకు వచ్చే మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే ప్రక్రియకు వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ శ్రీకారం చుట్టారు. వరుసగా జిల్లాల వారీగా మున్సిపల్ ఎన్నికల సమావేశాలను నిర్వహిస్తున్నారు. నిన్న వరంగల్ జిల్లాతో పాటు నేడు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన జిల్లా అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులతో ముఖ్య నేతలతో ప్రత్యేకంగా సమావేశమై వచ్చే పురపోరులో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం గురించి విస్తృతంగా చర్చించారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, అడ్డదారులు తొక్కినా 4000 పైచిలుకు గ్రామ పంచాయతీలు బీఆర్ఎస్ గెలవడం రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి స్పష్టమైన సంకేతమని కేటీఆర్ అన్నారు. 24 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని, అన్ని రంగాల్లో కుప్పకూలిన పరిపాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ పైన తీవ్ర ఆగ్రహంతో ఉన్నదని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు.

రేవంత్ చేతకాని పాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని చెప్పడానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష సాక్షమని, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఇంతకన్నా పెద్ద ఎదురుదెబ్బ తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు. కేవలం రెండు సంవత్సరాల్లోనే అధికార పక్షంపైన ఇంత తీవ్రమైన వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదని కేటీఆర్ అన్నారు.

అసెంబ్లీ ఫలితాలు అనంతరం మన పార్టీ అనేక సవాలను ఎదుర్కొని, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిని దాటుకొని?కాంగ్రెస్ ప్రభుత్వం పైన నిరంతర పోరాటం చేస్తూ మరోసారి ప్రజల మనసును చురగొన్నదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనతో విసిగిపోయిన ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు.

పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రజలు కాంగ్రెస్కు వ్యతిరేకంగా ప్రజలు మన పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేశారని, మరోసారి రాష్ట్ర ప్రజానీకం పల్లెలు పట్టణాలకు అతీతంగా మన పార్టీ వైపు చూస్తున్నారని కేటీఆర్ అన్నారు.

పార్టీ శ్రేణులంతా శక్తి వంచన లేకుండా గులాబీజెండాకు పూర్వ వైభవం తెచ్చేందుకు సరిహద్దుల్లో పనిచేసే సైనికుల్లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గత 24 నెలలుగా పట్టణాల్లో నెలకొన్న సమస్యలను ప్రజల ముందు ఉంచాలని కేటీఆర్ పార్టీ నేతలను కోరారు. పారిశుధ్యం నుంచి మొదలుకొని వీధీదీపాల వరకు అన్ని అంశాల్లో కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని కేటీఆర్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, రేవంత్ పాలనలో పట్టణాల్లో కొత్తగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, మున్సిపాలిటీలు సమస్యలకు కేరాఫ్ గా మారాయని మండిపడ్డారు. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నిధులకు పనులకు తిరిగి శిలాఫలకాలు వేయడం తప్పించి రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క పని కూడా లేదన్నారు.

సుమారు దశాబ్ద కాలం పాటు బీఆర్ఎస్ హయంలో పట్టణ ప్రగతితో పురపాలికల రూపురేఖలు మారిపోయాయని, ప్రతి మున్సిపాలిటీని గ్రోత్ ఇంజన్లు గా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. పట్టణ ప్రగతితో పాటు ప్రతి మునిసిపాలిటీలో అవసరమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని, వీటిని ప్రజలకు గుర్తు చేయాలన్నారు.

హైదరాబాద్ లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. కరీంనగర్ భారత రాష్ట్ర సమితి కోట అని, రెండున్నర దశాబ్దాలుగా అన్ని ఎన్నికల్లో పార్టీ వెంట కరీంనగర్ ప్రజానీకం నిలబడ్డారన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు తమ పరిధిలో ఉన్న మునిసిపాలిటీలు కార్పొరేషన్ లో పార్టీపరంగా ఉన్న మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతను తెలియజేశారు.

ఇప్పటికే ప్రతి వార్డు డివిజన్ వారీగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు నేతలు కేటీఆర్‌కి తెలియ జేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాల పైన కేటీఆర్, నేతలకు దిశానిర్దేశం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులందరికీ 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్,జనవరి9(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమాను అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి చేర్చే ప్రభుత్వ ఉద్యోగులు మా కుటుంబ సభ్యులుగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భావిస్తుందని వివరించారు. 1.02 కోట్ల ప్రమాద బీమాకు సంబంధించిన ప్రక్రియను అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో సంప్రదింపులు ముగిసినట్టు వివరించారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ఉన్న బకాయిలను సైతం ప్రతి నెల క్రమం తప్పకుండా దశలవారీగా విడుదల చేస్తూ వస్తున్నామని ఆ ప్రకటనలో వివరించారు. ఉద్యోగులకు ప్రమాద బీమాకు సంబంధించి ఇప్పటికే సింగరేణి, ట్రాన్స్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, జెన్కో పరిధిలోని ఉద్యోగులందరికీ కోటికి పైగా ప్రమాద బీమాను అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం చొరవతో చేపట్టిన కోటి రూపాయలకు పైగా ప్రమాద బీమా కార్యక్రమంతో ఇప్పటికే సింగరేణిలో 38,000 మంది రెగ్యులర్ ఉద్యోగులు వీరితోపాటు విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 71,387 మంది ఉద్యోగులకు ప్రమాద బీమా అందుబాటులోకి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదే తరహాలో ప్రభుత్వ ఉద్యోగులకు సైతం 1.02 కోట్ల ప్రమాద బీమాను అమల్లోకి తీసుకు వస్తున్నట్టు తెలిపారు.

# నిరుద్యోగుల యవ్వనాన్ని రోడ్ల పాలు చేసింది మీరు కాదా?

**నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్‌ది కపట ప్రేమే**

**మీ మొసలి కన్నీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది**

**అప్పుడు 'అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ' గుర్తుకు రాలేదా?**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఫైర్**

**హైదరాబాద్,జనవరి9(వార్త వేదిక సూర్య):** 'నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడు తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేశా చేశారు.అశోక్ నగర్ లైబ్రరీ సాక్షిగా పదేళ్లు నిరుద్యోగులను వంచించిన చరిత్ర మీది కాదా...? నాడు నోటిఫికేషన్ల పేరుతో ఊరించి, పరీక్షల పేరుతో వేధించి, నిరుద్యోగుల యవ్వనాన్ని రోడ్ల పాలు చేసింది మీరు కాదా...? అధికారం పోగానే మీకు నిరుద్యోగులు గుర్తొచ్చారా...? రాజకీయం కోసం బురద చల్లడం మానేసి, మేము ఇచ్చిన అపాయింట్ మెంట్ ఆర్డర్లను ఒకసారి లెక్కపెట్టుకోండి. అప్పుడు తెలుస్తుంది దమ్ము ఎవరిదో.. మోసం ఎవరిదో!

టీజీపీఎస్సీ క్వశ్చన్ పేపర్లను పప్పుబెల్లాల్లా బజార్లో పెట్టి అమ్ముతుంటే... కళ్ళు అప్పగించి చూసింది మీరు కాదా? 'లీకేజీ'లతో లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు పోసుకున్న పాపం మీది కాదా?

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థత మీది. రెండు సార్లు ప్రిలిమ్స్ రద్దు కావడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక వేదనకు గురయ్యారు. అప్పుడెందుకో మాట్లడలేదు?

మేము అధికారంలోకి రాగానే ఉద్యోగ భర్తీని మీలా 'లైట్'గా తీసుకోలేదు. ఒక 'పవిత్ర కార్యం'గా తీసుకున్నాం. ఎక్కడా ఎలాంటి లీకేజీలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఇప్పటికే 70 వేల మందికి ప్రభుత్వోద్యోగాలు కల్పించి.... 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశాం. ప్రభుత్వోద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారు.

గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ మీకు చేతకాక చేతులెత్తేస్తే... మేం విజయవంతంగా నిర్వహించాం. అది వాస్తవం కాదా...? గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 అపాయింట్ మెంట్ ఆర్డర్లను ఇచ్చాం. ఇది వాస్తవం కాదా...? త్వరలోనే గ్రూప్ 3 అపాయింట్ ఆర్డర్లను కూడా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అది నిరుద్యోగుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నా కమిట్ మెంట్.

**నిరుద్యోగ సోదరులకు విన్నపం**

నేను శాసనమండలిలో అన్న మాటలను కొందరు కావాలనే పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం మిమ్మల్ని



రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ... నేను ఆ మాట అన్నది మిమ్మల్ని తక్కువ చేయడానికి కాదు. తెలంగాణ భవిష్యత్తు మీరే. ప్రభుత్వోద్యోగాల భర్తీని మేం మొక్కుబడిగా తీసుకోలేదు. ఒక బాధ్యతగా తీసుకున్నాం. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు... మాట నిలబెట్టుకుంటున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలను చిత్తశుద్ధితో భర్తీ చేస్తున్నాం.

రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది నిరుద్యోగులున్నారు. ఓవైపు ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేస్తూనే... మరోవైపు పరిశ్రమల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించి ప్రైవేట్ రంగంలోనూ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

'జాబ్ క్యాలెండర్' విషయంలో మా ప్రభుత్వం క్లియర్ కట్ గా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేదు. ఈ విషయంలో శాస్త్రీయబద్ధంగా ముందుకు వెళ్లాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. నేను ఒక్కటే చెబుతున్నా.... మా ప్రభుత్వ చేతల్లో నిబద్ధత ఉంది. మీ పట్ల మాకు బాధ్యత ఉంది.

మీ కష్టం విలువ మాకు తెలుసు. రాజకీయ నిరుద్యోగుల మాటలు నమ్మి మోసపోకండి. వారి ఊబిలో చిక్కి... వారి రాజకీయ క్రీనీడలో భాగ స్వామ్యం కాకండి. మీ భవిష్యత్తుకు మాది భరోసా. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎప్పుడూ అండగా ఉంటుంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్ చేతుల మీదుగా
# టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటానికి సిద్ధం**

**రాజేంద్రనగర్‌లో టీఎస్‌యూటీఎఫ్ నాయకుల ప్రకటన**

మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య )

రాజేంద్రనగర్ మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ శివరాంపల్లి, ఎస్టీఓ రాజేంద్రనగర్, ఎంఈఓ రాజేంద్రనగర్ కార్యాలయాల్లో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చిస్తూ సీపీఎస్, టెట్ రద్దు అంశాలపై సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. గోపాల్ నాయక్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల భవిష్యత్తును దెబ్బతీసే సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అలాగే సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జనరల్ సెక్రటరీ వెంకటప్ప మాట్లాడుతూ, విద్యాశాఖలో ఉపాధ్యాయులపై పడుతున్న అదనపు పనిభారం, విధానపరమైన లోపాలను




సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల సమ స్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి, వైస్ ప్రెసి డెంట్ ఎం.డి. సాధత్ అలి, మాజీద్, సీతయ్య, నందన, గోపాలకృష్ణ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్‌యూటీఎఫ్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం సమావేశాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు సీపీఎస్, టెట్ రద్దు అంశాలపై తమ మద్దతును ప్రకటిస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు.

# టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి : సీపీఎస్ రద్దు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం (టీఎస్‌యూటీఎఫ్)**

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ డిమాండ్**

**అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

**ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**

మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య):

సేవలో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి పూర్తిస్థాయి మినహాయింపు ఇవ్వాలని, కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపివేసి విద్య ప్రైవేటీకరణను అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ మాట్లాడుతూ, సేవలో ఉన్న ఉపాధ్యాయులపై టెట్ నిబంధనలను బలవంతంగా అమలు చేయడం అన్యాయమని విమర్శించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ద్వారా ఉపాధ్యాయుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా



కోరుతున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ తక్షణ అవసరమని స్పష్టం చేశారు. జాతీయ విద్యా విధానం 2020 పేరుతో ప్రభుత్వ విద్య వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో, ఫిబ్రవరి 5న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పద్మశాలిపురం ప్రాంగణంలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో, మహేశ్వర్,మమత, లక్ష్మి,







మైలర్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, నాగమణి నిర్వహించబడగా, ప్రధానోపాధ్యాయులు రోజా వేరోనికా, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాధత్ అలీ, గోపాల్ కృష్ణ, ప్రకాష్ లింగం, శ్రీధర్, మాధవి, వంశీ, శ్రీధర చారి, రాములు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ అభివృద్ధిని గాలికి వదిలేసి, మజ్లిస్ పార్టీకి ప్రభుత్వం దారాదత్తం చేస్తోంది

**- బీజేపీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపాటు.**

మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య )

రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి తాకట్టు పెడుతోందని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం కాటేదాన్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీరుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని మజ్లిస్ పార్టీకి అప్పగించేందుకు కుట్ర చేస్తోందని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. దారుస్సలాంలో అసదుద్దీన్ ఒవైసీతో చర్చలు జరిపిన తర్వాతే, రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ జోన్‌లో కలిపారని..ఇది పూర్తిగా అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న రాజేంద్రనగర్, శంషాబాద్ ప్రాంతాలను హైదరాబాద్ కమిషనరేట్‌లో కలపడం వెనుక లోతైన రాజకీయ వ్యూహం ఉందని విమర్శించారు. రేపు ఇదే పంథాలో రాజేంద్రనగర్‌ను హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేసి ఇక్కడి ప్రజలకు అన్యాయం చేసేందుకు ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సిద్ధమయ్యారని ఫైరయ్యారు."నియోజకవర్గం సమస్యలతో



అట్టుడుకుతుంటే, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలను గాలికి వదిలేసి దుబాయ్ పర్యటనలు చేయడం సిగ్గుచేటు" అని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై కనీసం నోరెత్తి మాట్లాడని ఎమ్మెల్యే, ప్రస్తుతం తాను ఏ పార్టీలో (కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్) ఉన్నారో చెప్పుకోలేని దయనీయ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. డివిజన్ల విభజన వల్ల ఈ ప్రాంత అభివృద్ధికి తీరని లోటు జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా, రాజేంద్రనగర్ ప్రజల పక్షాన రానున్న రోజుల్లో భారీ ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సక్రమంగా నీటి సరఫరా చేయకుండా అక్రమ వసూళ్లు

**డివిజన్-18 జలమండలి అధికారులపై**

**బి.ఆర్.ఎస్ నేతల ఫిర్యాదు**

మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య )

ఖైరతాబాద్‌లోని రాష్ట్ర జలమండలి కార్యాలయంలో శుక్రవారం భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ నాయకులు జలమండలి ఐఏఎస్ అధికారి అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జలమండలి డివిజన్18 అధికారుల అనాగరిక వ్యవహార శైలిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ వినతిపత్రం సమర్పించారు. 2019 వరకు మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ ప్రాంతాలు గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడు గ్రామం పేరుతో ఏకమొత్తంగా నీటి వినియోగ రుసుములు వసూలు చేసేవారని, అనంతరం మున్సిపాలిటీగా మారినప్పటికీ జనాభా భారీగా పెరిగినా నీటి సరఫరా మాత్రం పెరగలేదని బి.ఆర్.ఎస్ నాయకులు పేర్కొన్నారు. పైగా గడచిన ఐదేళ్లుగా సరైన విధంగా బిల్లులు ఇవ్వకపోయినా, అకస్మాత్తుగా భారీ బిల్లులు చెల్లించాలంటూ అమాయక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.మున్సిపాలిటీ పెనాల్టీ



తీసుకొని అక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చినప్పటికీ, నీటి కనెక్షన్ పేరుతో మూడు రెట్లు పెనాల్టీ విధించడం అన్యాయమని తెలిపారు.

చట్టపరంగా ఇలాంటి చర్యలు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంప్లెక్స్‌లను వదిలిపెట్టి సాధారణ వినియోగదారులపై అభివృద్ధి, వాల్వుల పేరుతో అధిక రుసుములు వసూలు చేయడం పరిపాటిగా మారిందని, వాటర్ మీటర్లు చెడిపోయినా పట్టించుకునే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారని వివరించారు. కన్స్యూమర్ అకౌంట్ నంబర్ లేదనే నెపంతో ఇష్టారీతిన భారీగా రుసుములు వసూలు చేస్తున్నారని, అలాగే చట్టబద్ధత లేకుండా పైప్‌లైన్ కనెక్షన్లు ఇచ్చి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ బుల్డోజర్ తరహా పాలనతో ప్రజలపై భారం మోపుతున్న అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అక్రమాలన్నింటిని సరిచేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల మద్దతుతో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని జలమండలి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళతో పాటు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, నవీన్ కుమార్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, భానుచందర్, సుమనళిని, బిందు, రఫీక్, ఆశ్ఫాక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- ముగ్గుల పోటీల్లో మెరిసిన విద్యార్థులు!**

మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య ):

మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

ముగ్గుల పోటీల్లో భాగంగా విద్యార్థినులు పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో, గొబ్బెమ్మలతో ముస్తాబు చేశారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులను అందజేసి ప్రోత్సహించారు.

శనివారం నుండి సంక్రాంతి సెలవులు ప్రారంభం కానున్న



నేపథ్యంలో, విద్యార్థులకు మన సంస్కృతీ సంప్రదాయాల గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. భోగి మంటల విశిష్టత, సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత మరియు కనుమ రోజున పశువులను పూజించడం వెనుక ఉన్న అంతరార్థాన్ని వివరించారు. మన పండుగలు ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తాయని పేర్కొన్నారు.

పండుగ పూట పతంగులు ఎగురవేసే క్రమంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా సూచించారు.

విద్యుత్ తీగలకు దూరంగా పతంగులు ఎగురవేయాలని. పదునైన మాంజా (చైనా మాంజా) వాడకూడదని. డాబాల పై పతంగులు ఎగురవేసేటప్పుడు అజాగ్రత్తగా ఉండవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.






## స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బీజేపీ రాజేంద్రనగర్ యువమోర్చ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య )

స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బీజేపీ రాజేంద్రనగర్ యువమోర్చ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో రాజేంద్రనగర్ డివిజన్ నుంచి మొత్తం 15 జట్లు పాల్గొంటున్నాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను 10, 11 తేదీల్లో నిర్వహించనున్నారు. 11వ తేదీ సాయంత్రం 4 గంటలకు రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం జరగనుంది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు స్వామి వివేకానంద ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడమే ఈ టోర్నమెంట్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.టోర్నమెంట్‌కు సంబంధించిన డ్రా కార్యక్రమం రాజేంద్రనగర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోల్కొండగోషామహల్ జిల్లా ఇంచార్జ్ వై. శ్రీధర్ హాజరయ్యారు. అలాగే జి. బాబురావు, పవన్ రాజ్, వై. గోపాల్, దయాకర్, ఎస్. పెంటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## తడి, పొడి, హానికారక చెత్త
# వేరు చేసి సేకరించాలి

**- డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి ఆదేశం**

మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య)

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మూలం వద్దనే చెత్తను వేరుచేయడం తప్పనిసరిగా అమలు చేయాలని డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు డిప్యూటీ కమిషనర్ డోర్ టు డోర్ చెత్త



సేకరణ చేసే ఆటోడ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతిరోజూ ప్రతి ఇంటి నుండి వచ్చే చెత్తను తడి, పొడి మరియు హానికారక చెత్తగా వేరుచేసి సేకరించాలని సూచించారు. చెత్త సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, విధిగా ప్రతి ఇంటి నుంచి రోజువారీగా చెత్తను సేకరించాల్సిందిగా ఆదేశించారు. పరిశుభ్రత, ప్రజారోగ్యం దృష్ట్యా చెత్త నిర్వహణ ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, డోర్ టు డోర్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.

## రాజేంద్రనగర్ డీసీపీగా బాధ్యతల స్వీకరణ

**- శాంతిభద్రతలే ప్రధమ ప్రాధాన్యం**

మైలర్ దేవ్ పల్లి జనవరి, 09 (వార్త వేదిక సూర్య )

రాజేంద్రనగర్ డివిజన్ నూతన డీసీపీగా శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన పలువురు ఉన్నతాధికారు







లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీసీపీ శ్రీనివాస్, సీపీ సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఏసీపీ శ్రీనివాస్ నూతన డీసీపీని కలిసి పూలమొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్‌కు చెందిన పలువురు పోలీస్ అధికారులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.రాజేంద్రనగర్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో డీసీపీ కరచాలనం చేసి, వారితో పరిచయం చేసుకున్నారు.

## రాజేంద్రనగర్ జోన్ డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు

మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య):

రాజేంద్రనగర్ జోన్ డీసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. శ్రీనివాస్‌ను మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ రాజేంద్రనగర్ సర్కిల్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీకి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ రాజేంద్రనగర్ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ప్రస్తుత అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, అలాగే జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్‌తో పాటు ఎడ్లకాడి చంద్రశేఖర్, బి.ఆర్. సుమన్, కవ్వగూడం గౌతమ్ తదితరులు డీసీపీని కలిసిన వారిలో ఉన్నారు.








## ఘనంగా కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ సాధునేని మధుకర్ జన్మదిన శుభాకాంక్షలు

**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :** యాదగిరిగుట్ట మునిసిపల్ పరిధిలోని పాతగుట్టలో మాజీ కాంగ్రెస్ ఎంపీటీసీ సాధునేని మధుకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా సైదాపురం మాజీ సర్పంచ్ బీర్లశంకర్ ఆధ్వర్యంలో మహిళలకు రైస్ కుక్కర్లు పంపిణీ చేశారు. అంతకు ముందు స్థానిక నాయకులతో, పార్టీ శ్రేణులతో అభిమానులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేశారు.ఆయనను పలువురు నేతలు,పట్టణానికి చెందిన ముఖ్యులు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, కానుగు బాలరాజ్, బందారపు బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, కాటంరాజు, ఆకుల నరసింహ, గజవెల్లి ప్రవీణ్ కుమార్, మాటూర్ నవీన్, హేమేందర్, పచిమట్ల మనోజ్ గౌడ్, ఆకుల చందు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**కోరుట్ల జనవరి 09:( వార్తా వేదిక సూర్య ):** స్థానిక కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ యం.ఎ.గఫార్ మాట్లాడుతూ ముగ్గు అనేది ఇంటి వాకిలి, ఇంటి లోపలా అంతటా అలకరించు భారతీయ సాంప్రదాయమని దీనినే ఉత్తర భారతదేశంలో రంగోలి అని పిలుస్తారని, ఇంటి ముందు పేడ నీళ్ళతో కళ్ళాపి జల్లి పిండితో వేస్తారని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ యం.ఎ కిజర్, కరస్పాండెంట్ యం.ఎ గఫార్, జాయింట్ సెక్రటరి యం.ఎ అఫ్రోజ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ గోపి మారసి, క్రిస్టినా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

## గ్రామ ప్రజలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కాటేపల్లి గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్**

**గ్రామంలో పాలక వర్గం, ప్రజలతో కలిసి శ్రమదానం కార్యక్రమం**

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలను మన పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వల్లల పుష్పలత వెంకటేష్ ,గ్రామవార్డు సభ్యులు మంత్రి జయమ్మ కుమార్, గంధమల్ల మధు ,గంధమల్ల నరసింహులు ,గంధమల్ల స్వరూప , జువ్వగాని మన్నెమ్మ , పల్లపు నరేందర్ , కొడుదల రాజు , కానుగొంటి గణేష్ ,వడ్లకొండ సాయికిరణ్ , యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి , గ్రామ శాఖ అధ్యక్షులు పడమటి రామ్ రెడ్డి , యూత్ నాయకులు పచ్చిమట్ల రాజు గౌడ్ , గ్రామ కార్యదర్శి మల్లేష్, గ్రామ కారోబార్ కవిత , మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ డిమాండ్**



**వలిగొండ :జనవరి 9 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను నామమాత్రంగా ప్రకటించి, వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని వలిగొండ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం తీసుకువెళ్లి సంచుల పైన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ ఫోటో ముద్రించి పంచుతుంది. అదే మన తెలంగాణ రాష్ట్రానికి చెందినా వ్యక్తి ప్రధానమంత్రిగా చేసిన శ్రీ పీవీ నరసింహారావు ఫోటో ముద్రించడానికి మాత్రం కాంగ్రెస్ పార్టీకి మనసొప్పలేదు. కానీ గాంధీ వారసులమని నకిలీ గాంధీలుగా చలామణి అవుతున్న కుటుంబానికి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని మరింత ప్రతిష్ఠంగా బాధ్యతాయుతంగా నిర్వహించడం కోసం. వ్యక్తుల పేర్లు కాకుండా వికసిత్ భారత్ లక్ష్యంగా జీ రాం జీ అని పేరు మార్చడం జరిగింది. దీనిపైన కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నిరసన తెలియజేయడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. జి రామ్ జి పథకం ద్వారా ప్రజలకు 125 రోజులు పని దినాలు పెంచుతూ, నాణ్యమైన పనిని కల్పిస్తూ, పనిరోజులు లేని యెడల వారికి ఉపాధి భృతి నీ , కల్పించడం, రైతులకు వ్యవసాయ పనుల సమయంలో పనులు నిలిపివేయడం, భవన నిర్మాణ పనులలో ఉపాధి కార్మికులను ఉపయోగించుకోవడం ఈ రకంగా అనేక రకాలుగా ప్రజలకు మేలు చేయడం కోసం ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు

# విద్యార్థుల సమగ్ర ప్రతిభకు వేదికగా జాస్ టాలెంటో ఫియెస్టా

**ముఖ్య అతిథిగా గ్రంధాల చైర్మన్ అవెజ్**

**ధన్యవాదాలు తెలిపిన ప్రెసిడెన్సీ గ్రూప్స్ ఆఫ్ చైర్పర్సన్ తీగల జయలక్ష్మి**

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :-**

ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న బచ్‌పాన్ స్కూల్, అకాడెమిక్ హైట్స్ స్కూల్ మరియు హ్యాపీ మెడోస్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన “జాస్ టాలెంటో ఫీస్టా 2026” ప్రతిభా ప్రదర్శన కార్యక్రమం 8,9లో సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.

నర్సరీ నుండి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి తనలోని ప్రత్యేక ప్రతిభను ప్రదర్శించుకునే ఒక స్వేచ్ఛాయుత వేదికగా రూపొందించబడింది. విద్యార్థులు తమ సంవాద నైపుణ్యాలు, అకాడెమిక్ పరిజ్ఞానం, సృజనాత్మకత, గణిత మరియు తార్కిక ఆలోచనా శక్తి, ప్రజెంటేషన్ స్కిల్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, నృత్యం మరియు సంగీతం, సైన్స్ ఎక్స్‌పెరిమెంట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ తయారీ, నాటక ప్రదర్శనలు, తెలుగు -హిందీ-ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు, జనరల్ నాలెడ్జ్, కోడింగ్ మరియు టెక్నికల్ స్కిల్స్ వంటి విభిన్న అంశాలలో తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్. అవెజ్ చిస్తి, డిడ్డి బాలాజీ, హాజరై తిలకించారు,విద్యార్థుల ప్రతిభ చూసి ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలలోనే కాకుండా అన్ని కోణాలలో సమగ్రంగా అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దడమే తమ సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందుకే ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు కోడింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫైనాన్స్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ వంటి ఆధునిక నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నామని, అలాగే గణిత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్, బేసిక్ మ్యాథ్స్ శిక్షణను అందిస్తున్నామని తెలిపారు.



పోటీ ప్రపంచానికి విద్యార్థులు సిద్ధంగా ఉండేందుకు మ్యాథ్స్ మరియు సైన్స్ ఫౌండేషన్ కోర్సులు, భద్రత కోసం కరాటే శిక్షణ, ఆరోగ్యానికి క్రీడలు, మానసిక ఉల్లాసం మరియు సృజనాత్మకత కోసం నృత్యం, సంగీతం వంటి కార్యక్రమాలను కూడా భాగంగా నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని జాస్ టాలెంటో ఫియెస్టాను విజయవంతం చేశారు. ఈ ఉత్సవం ప్రతి పిల్లవాడు ప్రత్యేకమైనవాడే అన్న భావనను సమాజానికి చాటిన ఒక విద్యా ఉత్సవంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రానికి మెటీరియల్ అందజేసిన వార్డు సభ్యులు జూకంటి మధు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ ,మూటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్**

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-**

మూటకొండూరు మండల కేంద్రంలో యువ నాయకుడు మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గ్రామపంచాయతీ 12వ వార్డు సభ్యులు జూకంటి మధు నేటి బాలలే రేపటి పౌరులు అని వారు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తొలిమెట్టుగా వారి యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారు అడిగిన వెంటనే తన స్వంత నిధులతో అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాల 3 కీ మెటీరియల్ కుర్చీలు, పలకలు, పుస్తకాలు, టేబుల్స్, ఫ్యాన్, గ్యాస్ స్టవ్, లాంటివి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ ,మూటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ పాల్గొని ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని యువకులు ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని వారికి మేము కూడా అండగా ఉంటామని తెలిపారు.ఐ సి డి ఎస్ తరపున మరియు



అంగన్వాడి టీచర్ల తరఫున, పిల్లల తల్లిదండ్రుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు , గ్రామ శాఖ బుగ్గ కొమురయ్య ,వంగాల మహేందర్ , కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, మాజీ మండల ఉపాధ్యక్షులు భుమాండ్ల అశోక్ , గాజుల వెంకటేష్ , యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్ రెడ్డి, భూమండ్ల వెంకటేష్, కొల్లూరు రంజిత్, ఆలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ ఆలేటి ఉమేష్, వినయ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి జనవరి 9( వార్త వేదిక సూర్య )**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు . శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలం వంక మామిడి గ్రామంలో 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో( బీబీనగర్ చిన్న రావులపల్లి , జైనపల్లి, మగ్దూమ్ పల్లి, గూడూరు, వలిగొండ నర్సాపూర్ , భువనగిరి హుస్నాబాద్, వడపర్తి , వలిగొండ మండల కేంద్రంలో, పోచంపల్లి మండలం వంకమామిడిలో )మొత్తం 9 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సబ్ స్టేషన్లు ఏర్పాటు జరిగితే రైతులకు లో వోల్టేజి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. మూడు కిలోమీటర్ల మేరకు పైప్లైన్లు వేయడం, ఇటీవల మోటర్లు



పెరగడంతో లో ఓల్టేజి సమస్య వస్తుందని తెలిపారు. సబ్ స్టేషన్లు ఏర్పాట్లు పూర్తయితే రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లాయిపల్లి, బునాది గాని కాల్వ , ధర్మారెడ్డి పల్లి కాల్వ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వంరూ. 480 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఎస్ ఈ. కె సురేష్ , డి ఈ మల్లికార్జున , సుధీర్ కుమార్, ఏడిఈఎం పద్మ , ట్రాన్స్కో మండల ఏ ఈ కే. శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , గ్రామ సర్పంచ్ మచ్చ శ్రీనివాస్ ,డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి , మర్రి నరసింహారెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుర్వి వెంకటేష్ , నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అని రెడ్డి జగన్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, నోముల బస్వా రెడ్డి, బోదాస్ ఈదయ్య, మల్లయ్య, మహేష్, చుక్క శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్‌లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి జనవరి 9 ( వార్త వేదిక సూర్య):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టూరిజం పార్కులో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం లో ఆయన మాట్లాడారు . మున్సిపల్ లో 13 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ శ్రేణులందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక స్తోమత ,వ్యక్తి, కార్యకర్తల బలం , ఎమ్మెల్యే అండ ఉన్నవారికి సమర్థులైన గెలుపు గుర్రాలకి అవకాశం ఉంటుందని తెలిపారు. వార్డుల్లో పర్యటించి ఆశా వాహూలందరి దగ్గర దరఖాస్తు లు తీసుకోవాలని సూచించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసే మున్సిపల్ లో పార్టీ జెండా ఎగరవేయాలని అన్నారు.

**పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ**

టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు సిబ్బంది 50 మందికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వెటర్లు శుక్రవారం పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ,



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ,జిల్లా నాయకులు తడక వెంకటేష్, కళ్లెం రాఘవరెడ్డి , సామ మధుసూదన్ రెడ్డి ,మర్రి నరసింహారెడ్డి, కర్నాటి సుధారాణి, నాయకులు సామ మోహన్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి , భారత వాసుదేవ్, బందారు ప్రకాష్ రెడ్డి , సురపల్లి రమేష్, అంకం పాండు, కొయ్యడ శ్రీను , అని రెడ్డి జగన్ రెడ్డి , హరి శంకర్, రావుల జంగయ్య, చేరాల సుధీర్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ మహోత్సవానికి యాభై వేలు విరాళం అందజేసిన మాజీ సర్పంచ్

**తుంబాయి గ్రామంలో మల్లికార్జున స్వామి, బ్రమరాంబిక అమ్మవార్ల నూతన గుడి నిర్మాణం**

**త్వరలో కళ్యాణ మహోత్సవం**

**కళ్యాణ మహోత్సవానికి 50 వేలు విరాళం అందజేసిన నాంచారిపేట మాజీ సర్పంచ్ పైల్ల వినోద సుధాకర్ రెడ్డి**

**కృతజ్ఞతలు తెలిపిన తుంబాయి గ్రామస్తులు**

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :**

నాంచారిపేట (తుంబాయి) గ్రామస్తులు అందరం కలిసి మల్లికార్జున స్వామి, బ్రమరాంబిక అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని నాంచారిపేట మాజీ సర్పంచ్ పైల్ల వినోద సుధాకర్ రెడ్డి అన్నారు . యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారిపేట మధిరే గ్రామం అయిన తుంబాయి గ్రామంలో మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్ల నూతన గుడి నిర్మాణం, త్వరలో కళ్యాణోత్సవ కార్యక్రమం ఉండగా కళ్యాణ మహోత్సవానికి ,గుడి నిర్మాణానికి తుంబాయి గ్రామస్తులు మాజీ సర్పంచ్ పైల్ల వినోద సుధాకర్ రెడ్డిని ఆర్థిక సాయం అడగ్గ వెంటనే స్పందించి యాభై వేల నూట పదహారు రూపాయలు (50.116/-)గుడి నిర్మాణ కళ్యాణ మహోత్సవానికి వారు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో






తుంబాయి గ్రామంలో జరగబోవు మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందాం అని అన్నారు. గుడి నిర్మాణం , కళ్యాణ మహోత్సవం కోసం సహాయం చేసిన మాజీ సర్పంచ్ కి తుంబాయి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నిషిత నరేష్ రెడ్డి,మహేష్ రెడ్డి, తుంబాయి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**- సిపిఎం డిమాండ్**



**మోత్కూరు; జనవరి 09 ( వార్త వేదిక సూర్య):** ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామీణ పేదలకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహారించు కోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో వలసలు నివారించి స్థానికంగా పనులు కల్పించాలని వామపక్షాలు చేసిన అనేక పోరాటల ఫలితంగా 2005 లో నాటి యూపిఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం తెచ్చారని దానితో గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పనికల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. 2014 లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమేణా ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ, నిధులని గణనీయంగా తగ్గించడంతో పాటు ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను కూడా తగ్గించుకుంటూ వస్తుందని విమర్శించారు.. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సి ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కూలీలకు ఉపాధి కల్పిస్తున్న ఈ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నీరుకార్చాడం సరికాదన్నారు. ప్రస్తుతం ఈ చట్టంలో కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని, కానీ ప్రస్తుత బిల్లులో కేంద్రం నిధులను 60 శాతానికి కుదించి, 40 శాతం నిధులు రాష్ట్రాలే భరించాలని పేర్కొనడం దారుణమని అన్నారు. ఇప్పటికే నిధులలేమితో అల్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు బారాలు మోపుతూ చట్టాన్ని నీరుకార్చే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును తొలగించి వికసిత భారత్ – గ్యారేంటి ఫర్ రోజ్ గారీ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ 2025 ( విబీ – జీ రామ్ జీ ) గా మార్చి బిల్లును పార్లమెంట్ లో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సంప్రదాయలను తుంగలో తొక్కి, ప్రతిపక్షాలు మాట్లాడే సమయం ఇవ్వకుండా బిల్లు అమోదించారని ఆరోపించారు.. గాంధీ పేరును భరించలేని శక్తులే ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న గ్రామీణ పేదల ఉపాధి హక్కును హరించేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఉపాధి హక్కు రక్షణకోసం ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాడాలని వెంకటనర్సు పిలుపునిచ్చారు.

# ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి...

**మోత్కూరు: జనవరి 09 ( వార్తా వేదిక సూర్య)** మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావు లేకుండా తుది ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు, రెవిన్యూ కలెక్టర్ భాస్కర్ రావు ఆదేశించారు.. శుక్రవారంనాడు మోత్కూరు మున్సిపల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.





ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 12వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని అన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్క ఓటు కూడా ఎంతో కీలకం అయినందున, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే సమయంలో బోగస్ ఓటర్లకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. ఉద్దేశ్యపూర్వకంగా, నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ అనవసర తప్పిదాలకు తావు కల్పిస్తే, సంబంధిత బూత్ లెవెల్ అధికారులను, సూపర్వైజర్లను, ఇతర అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని హెచ్చరించారు.. తుది జాబితా వెలువరించడానికి ముందే సవరించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను ర్యాండమ్‌గా చెక్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు పటిష్టంగా విధులు నిర్వహించా లన్నారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేసతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థలో కీలకంగా మారిన పెట్రోలింగ్ వాహనాలు

**ఫోన్ చేసిన మరుక్షణమే ప్రజలకు అందుబాటులో వాహనాలు**

**మోత్కూరు ;జనవరి 09 (వార్త వేదిక సూర్య):** పోలీస్ వ్యవస్థలో పెట్రోలింగ్ వాహనాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయి.ఏ చిన్న సమాచారం అందిన మరుక్షణమే స్పందిస్తూ, ఆ సంఘటన స్థలానికి సమయానికి చేరుకొని పరిస్థితులను సమీక్షించడం ఈ వ్యవస్థ ప్రత్యేకత.. ప్రజలకు నేరుగా, వెంటనే అందుబాటులో ఉండే పోలీస్ విభాగం ఇదే.గ్రామ గ్రామానా నిరంతరం తిరుగుతూ పెట్రోల్ వాహనాలు శాంతిభద్రతల పరిరక్షణలో ముందంజలో ఉన్నాయి. అనుమానాస్పద కదలికలను గమనించడం, చిన్న ,చిన్న గొడవలు పెద్ద సమస్యలుగా మారకుండా అడ్డుకోవడం, నేరాలకు ముందే అడ్డుకట్ట వేయడం వంటి బాధ్యతలను సమర్ధంగా నిర్వహిస్తున్నాయి. దీంతో పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొనడంలో పెట్రోలింగ్ వ్యవస్థ ప్రధాన పోషిస్తోందని చెప్పవచ్చు. .ప్రత్యేకంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేయడం వల్ల దొంగతనాలు,




చోరీలు, అక్రమ కార్యకలాపాలు గణనీయంగా తగ్గుముఖం పడుతున్నాయి. పోలీస్ వాహనం కనిపిస్తే చాలు, నేరగాళ్లలో భయం, ప్రజల్లో ధైర్యం కలుగుతోంది. మహిళలు, వృద్ధులు, నిర్భయంగా జీవించే పరిస్థితి ఏర్పడుతోంది. ప్రమాదాలు, కుటుంబ కలహాలు వంటి ఆపద సమయాల్లో మేమున్నాం అంటూ ముందుగా స్పందించేది కూడా పెట్రోలింగ్ వాహనాలే. బాధితులకు తక్షణ సహాయం అందించడం, అవసరమైతే ఆసుపత్రులకు తరలించడం, సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచుతున్నాయి.ప్రజలతో నిత్యం మమేకమై, వారి సమస్యలను అక్కడికక్కడే విని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ తెలంగాణ పోలీస్ పెట్రోలింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వైర్‌లెస్ కమ్యూనికేషన్ సహకారంతో వేగంగా స్పందించడం సాధ్యమవుతోంది.మొత్తంగా చూస్తే, పెట్రోలింగ్ వాహనాలు కేవలం పోలీస్ వాహనాల కాదు. అని ప్రజల భద్రతకు భరోసా, ప్రశాంతత జీవనానికి రక్షణ పోలీసుల అంకిత భావం. నిరంతరం పెట్రోలింగ్ వల్లనే సమాజంలో చట్ట పాలన నిలకడగా కొనసాగుతుందని చెప్పవచ్చు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో మోత్కూరులో బి.ఆర్.ఎస్ జెండా ఎగరాలి

**- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

**మోత్కూరు: జనవరి 09 ( వార్త వేదిక సూర్య )** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి మోత్కూరులో మరోసారి బి.ఆర్.ఎస్. చైర్మెన్ పీఠం దక్కించుకొని మున్సిపల్ పై టిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ తీపి రెడ్డి సావిత్రి , మేఘా రెడ్డి ఇంటి ఆవరణంలో జరిగిన మోత్కూరు మున్సిపల్ బి.ఆర్.ఎస్. ముఖ్య కార్యకర్తల సమావేశంలో కిషోర్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రాకముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారం వచ్చి రెండేళ్లు దాటిన నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.
ప్రస్తుతం కాంగ్రెస్ పరిపాలన అస్తవ్యస్తంగా ఎవ్వానికి వాడే యమునతీరుగా తయారయ్యిందన్నారు.ఇటీవల స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఆ పార్టీ పూర్తిగా డీలా అయ్యిందని, ఆ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ రెండో స్థానంలో నిలిచిందన్నారు. రానున్న ఏ ఎన్నికలు వచ్చినా బి.ఆర్.ఎస్ గెలుపుకే రాష్ట్ర ప్రజలు కంకణం కట్టుకున్నారని.. ఈ నేపథ్యంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు, నాయకులు, సమన్వయంతో పనిచేస్తానే బి.ఆర్.ఎస్ విజయం ఖాయమన్నారు. రాష్ట్రంలో అరాచకాలు దాడులు.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రశ్నించే వారిపై అరాచకాలు , దాడులు అన్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు బి.ఆర్.ఎస్. కార్యకర్తల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక ఎన్నికల్లో అనేక అక్రమాలు చోటు చేసుకుంటాయని,,. ఓట్ల లెక్కింపు అధికార దుర్వినియోగం, ధైర్యం దమ్ము లేక పిరికిపంద లాగా వ్యవహరించారని మండిపడ్డారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు తారుమారు చేసే అవకాశం ఉందని , ప్రజల సహకారంతో బిఆర్ఎస్ నాయకులు అన్నిటిని ఎదుర్కోనాలని చెప్పారు. రంగారెడ్డి ఎత్తిపోతల ఎజెండా చేసిన అన్యాయాన్ని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రశ్నిస్తే దానిని





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రజెంటేషన్ చేసి బి.ఆర్.ఎస్. శాసనసభ్యులపై స్పీకర్‌తో మైక్ కట్ చేయించారని తెలిపారు. పాలమూరు సస్యశ్యామలం చేయాలని కెసిఆర్ ప్రయత్నిస్తుంటే రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎత్తిపోతలకు 165 రిజర్వాయర్ చేస్తే 90 రిజర్వాయర్ తెలంగాణకు వస్తుందని... ప్రస్తుతం 45 టీఎంసీలు మాత్రమే వస్తుందని అంటున్నారు.

తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ రెండేళ్లలో తుంగతుర్తి నియోజకవర్గంలో ఏ ఒక్క పని ముందుకు సాగలేద న్నారు. అదేవిధంగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఇందిరా నగర్, రాజన్న గూడెం, వడ్డెర కాలనీ సుందరయ్య కాలనీ, సాయిబాబా కాలనీ కోవిడ్ లిస్టు పెట్టారు, 5,6 సార్లు రిజిస్ట్రేషన్ అయినా 650 ఇండ్లను బ్లాక్ లిస్టులో పెట్టి ఆ ఇండ్లను ఎవరు కొనవద్దు అమ్మ వద్దని మండల అధికారులు నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ప్రజా పాలన అంటూనే పేద ప్రజలపై ఇలా చేయడం ప్రభుత్వానికి సరైన విధానం కాదన్నారు. ఈ ఇండ్ల విషయంలో ఆ 650 ప్రజలకు న్యాయం జరగకుంటే బి.ఆర్. ఎస్ పార్టీ పక్షాన ఆందోళన చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో రాకపోవడం వల్ల తీవ ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని గతంలో పదేపదే ప్రశ్నించిన ఎమ్మెల్సీ కోదండరాం నేడు ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించటం లేదని అన్నారు. నాడు తెలంగాణ కోసం ఆంధ్ర వారితో ఇబ్బందులు పడ్డామని నేడు రేవంత్ ప్రభుత్వంలో సలహాదారులు నుంచి మొదలు అనేక పదవులలో ఆంధ్ర వారే ఉన్నారని నేడు తెలంగాణ ప్రజలు. మళ్లీ ఇబ్బందులు పడవల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ తాము అధికారం ఉన్నప్పుడు 20,000 ( ఇరవై వేల ) పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందులో కోత పోయడానికి అన్ని రకాల ప్రయత్నం చేస్తుందని, అన్నారు.

డెస్క్ జర్నలిస్టులతో పాటు జర్నలిస్టు వృత్తి లో పనిచేసే జర్నలిస్టులందరికీ. అక్రిడేషన్లు ఇవ్వాలని కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి.ఆర్. ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపి రెడ్డి మెఘారెడ్డి, కొనతం యాకూబ్ రెడ్డి, మదర్ కమిటీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహారెడ్డి బి.ఆర్.ఎస్. మండల ,పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కొండ సోమల్లు , మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, స్థానిక నాయకులు మర్రి అనిల్ కుమార్, చొల్లేటి నరేష్ , గజ్జి మల్లేష్,మొరిగాల శ్రీను, జిట్టా సాయికుమార్ , మొరిగాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేస్తున్న సర్పంచ్ అలకుంట్ల సుధాకర్‌కి అభినందనల వెల్లువ

**గ్రామ సంక్షేమానికి అంకితమైన సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్‌కు సుద్దాల గ్రామ ప్రముకులు ఘన సన్మానం కార్యక్రమం.**

**గుండాల వార్తవేదిక సూర్య శుక్రవారం 09 :** బ్రాహ్మణపల్లి గ్రామం నుండి గెలుపొందిన సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ గారికి సుద్దాల గ్రామ ప్రజలు ఘనమైన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, సంక్షేమ పథకాల అమలులో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం వల్ల సుధాకర్ గారు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు.

గ్రామ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కార మార్గాలు సూచించడంలో ఆయన చూపుతున్న చొరవ



గ్రామస్థుల ప్రశంసలను అందుకుంటోంది. పంచాయతీ వ్యవహారాల్లో పారదర్శకత, బాధ్యతాయుత నాయకత్వం ప్రదర్శిస్తూ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని గ్రామ పెద్దలు కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షిస్తూ శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యతను, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను చాటిచెప్పుతూ ఆదర్శప్రాయంగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుద్దాల గ్రామ ప్రముఖులు,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ గౌడ్,సుద్దాల బి ఆర్ ఎస్ గ్రామాషాక అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్, మాజీ అధ్యక్షుడు తోటకురి బిక్షం,మాజీ బి ఎస్ ఎఫ్,కమాండర్ దళం,బత్తిని రవి గౌడ్,తదితరులు పాల్గోని అభినందనలు తెలిపారు.






# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**వలిగొండ: జనవరి 9 (వార్తావేదిక సూర్య):**
వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి పరిశీలించారు.సంబంధిత అధికారులు పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులను ఇసుక సరఫరా ఖర్చులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఇసుక ధర విషయంలో ఎవరైనా విక్రేతలు అధిక ధరలు వసూలు చేసినట్లయితే, వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులు వెంటనే అందుబాటులో ఉండి పరిష్కరించాలని సూచించారు. ప్రతి వారం నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ని వనస్థలిపురం లోనే కొనసాగించాలి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, జనవరి 09(వార్త వేదిక సూర్య):** రెవెన్యూ శాఖ( రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంత్‌ని శుక్రవారం ఎల్.బి.నగర్



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ని వేరే చోటుకి తరలిస్తున్న విషయం పై చర్చించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం మునగానూరు లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు తరలించడానికి సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రస్తుత వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం బిల్డింగ్ యజమాని తడకమల్ల విష్ణుమూర్తి గారితో కలిసి వెళ్లి ప్రభుత్వ కార్యదర్శి స్టాంప్స్ ు రిజిస్ట్రేషన్ రాజీవ్ గాంధీ హనుమంతు గారిని కలవడం జరిగింది. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆ బిల్డింగ్ నందు ఉన్న సబ్ రిజిస్టర్ భవనం రూపాయి అద్దె లేకుండా దాదాపు 30 సంవత్సరాలు ఉచితంగా ఇవ్వడానికి బిల్డింగ్ యజమాని తడకమళ్ల విష్ణు మూర్తి ముందుకు రావడం జరిగింది అని, ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకొని వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వనస్థలిపురం లోనే కొనసాగించి దానికి అనుగుణంగా తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. దానికి గాను వారు సంతోషం వ్యక్తం చేస్తూ తప్పకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉచితంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిన భవన యజమానిని సుధీర్ రెడ్డి అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మనోజ్ గౌరిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు (ఎం), జనవరి 09 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలం శ్రీ గాయత్రిన్నాఖ కాంక్రీట్ క్యాలెండర్ ని హైదరాబాద్ మేడిపల్లి వద్ద బిక్షమయ్య గౌడ్ ఆఫీసులో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దగాని వెంకన్న, బత్తిని




మహేష్, మస్కాపురం సంతోష్ , దండు ప్రసన్న కుమార్, నిమ్మ రెడ్డి అశోక్ రెడ్డి, మర్రి ప్రసాద్, వంగపల్లి ఎల్లేష్, దండు సురేష్, బత్తిని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ శ్రీ గాయత్రిన్నాఖ క్వాలిటీ కాంక్రీట్,సర్వీస్‌ని సమయానికి కస్టమర్లకు అంద చేస్తుందని అన్నారు. కాంక్రీట్ అవసరం ఉన్న వారు ఈ నెంబర్లను 9959896065,7601082288 సంప్రదించాలని మార్కెటింగ్ మేనేజర్ దండు ప్రసన్న అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఏసీపీ టి. శ్రీనివాస్

**మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య):** చైనా మంజా వినియోగం వల్ల మనుషులకే కాకుండా పక్షులకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని, దీని వాడకం పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందని హైదర్‌గూడ పెద్ద తాళ్లకుంట వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ చైనా మంజా వల్ల ప్రమాదాలు, ప్రాణనష్టం జరుగుతున్న సంఘటనలు పెరుగుతున్నాయని, ప్రజలు స్వచ్ఛందంగా దీని వినియోగాన్ని మానేయాలని సూచించారు.ప్రజల భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ముఖ్యంగా పండుగల సమయంలో చట్టవిరుద్ధమైన మంజాను ఉపయోగించకుండా సహకరించాలని ఆయన కోరారు.

## ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సికింద్రాబాద్ జనవరి 09(వార్త వేదిక సూర్య):** మండల ప్రజా పరిషత్ ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాలలోని శుక్రవారం స్థానిక పాఠశాల హెడ్ మాస్టర్ బి.కల్పన అధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేసి గాలిపటాలు ఎగరవేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఎస్జీటీ సయ్యద్ రూహి మాట్లాడుతూ...భోగ భాగ్యాలనిచ్చే భోగి, సరదానిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ, కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎస్జీటీ టి.వర్షా తదితరులున్నారు



## పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

**- భాజపా నేత మధుసూదన్ యాదవ్**

**మోత్కూరు: జనవరి 09 (వార్తా వేదిక సూర్య):** గ్రామాలల్లో ఉండే నిరుపేదలకు ఉపాధి కల్పించటం,వారి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా జీ రామ్ జీ కొత్త పథకం తీసుకొచ్చిందని భాజపా మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన పథకానికి చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో ప్రతిపక్షాలు అనవసరంగా దుష్ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు.. ఈ పథకం అమలైతే కాంగ్రెస్ పార్టీ గ్రహించి ఆ పార్టీ నిర్వీరం అవుతుందని భ్రమతో తప్పుడు ప్రచారం మొదలు పెట్టారని చెప్పారు.. ఉపాధి హామీ పథకం పేరు మార్చలేదని, కొత్త పథకాన్ని తీసుకు వచ్చినట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ పథకానికి 90 శాతం నిధులు కేంద్రమే ఇస్తోందని 10 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయన్నారు. ఈ పథకంతో పేదలకు మరింత లాభం చేకూరే విధంగా ఉండాలనే మోదీ కొత్త పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రతిపక్షాల చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు.



## సెయింట్ ఆన్స్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**మోత్కూరు; జనవరి 09 ( వార్త వేదిక సూర్య ):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియంలో శుక్రవారం నాడు విద్యార్థులకు, వారి తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి పి. కార్తీక ద్వితీయ బహుమతి ఏ.



సంతోష, తృతీయ బహుమతి కే మమత గెలుచుకోగా మరో 15 మందికి ప్రోత్సాహక బహుమతులను ప్రజాభారతి సాహితీ సంస్థ గౌరవ సలహాదారులు ఎస్. ఎన్.చారి చేతుల మీదుగా అందజేసినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పసల మరియన్న వైస్ చైర్మన్ విజయ తెలిపారు అనంతరం చిన్నారులకు భోగి పండుగ పోసి ఆశీర్వదించారు.

## సంక్రాంతి సంబరాలు..

**మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు**

**మోత్కూరు: జనవరి 09 ( వార్త వేదిక సూర్య ):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులకుముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల రంగవల్లికలతో పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించారు. పోటీలల్లో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు ముగ్గుల పోటీల ఇంచార్జి మర్రి జయశ్రీ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తూ పండుగ సంప్రదాయాలను చూపుతుందని పేర్కొన్నారు.



# పులిమామిడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా ..

**- సర్పంచ్ ఎంబడి రమేష్**

**మహేశ్వరం వార్త వేదిక సూర్య**

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ముఖ్యంగా వాటర్ అండర్ డ్రైనేజీ వీధిలైట్లు సీసీ రోడ్లు సమస్యలను తొందరలోనే చేస్తానని ముఖ్యంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కొంతమందికే వచ్చాయి.

గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చేస్తానని అలాగే పింఛన్లు ప్రతి వృద్ధులకు. వితంతులకు ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చేస్తానని గ్రామంలో గ్రామ పంచాయతీకి వచ్చే వాటర్ బోరు మోటర్



చెరువులో ఉండడం వల్ల చెరువు నిండినప్పుడు చెరువు మధ్యలో అయిపోయాయి బోరు వేయాలన్న గ్రామపంచాయతీ సిబ్బంది పడవ ద్వారా వెళ్లడం వస్తుంది

ఈ సమస్యను నేను గ్రామ పంచాయతీ సెక్రెటరీ మా పాలకవర్గంతో అధికారుల దృష్టికి తీసుకుపోయి అతి తొందరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని తెలపడం జరుగుతుంది గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకు వచ్చి మీ సమస్యలను పరిష్కరిస్తానని గ్రామస్తులకు తెలియజేశారు. నాపై నమ్మకంతో ఓటు వేసి నన్ను గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు నా గ్రామ ప్రజలు ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు. సెక్రెటరీ రాజు. వార్డ్ మెంబర్స్ రవి గౌడ్. మహేష్. లక్ష్మమ్మ. సాయి. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాదకరంగా మైదానం : మహేష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి జనవరి 09 ( వార్త వేదిక సూర్య ):** మైలార్దేవ్‌పల్లి ప్రాంతంలోని ప్రజా మైదానం ప్రస్తుతానికి చెత్తతో నిండిపోయి, స్థానికుల జీవితానికి సవాలుగా మారింది. చిన్నారులు ఆటలు ఆడే, పెద్దలు నడక మరియు





వ్యాయామం కోసం ఉపయోగించే ఈ మైదానం, ఇప్పుడు చెత్త డంపింగ్ కేంద్రంగా మారడంతో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొన్నాయి.

ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ కాంగ్రెస్ నాయకుడు బి. మహేష్ గౌడ్ ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రజా మైదానాన్ని స్వచ్ఛంగా, సురక్షితంగా ఉంచడం ద్వారా చిన్నారులు, పెద్దలు, వృద్ధులు అందరికీ ఉపయోగకరంగా ఉంటారు. కానీ ప్రస్తుతం చెత్త కూల్చివేయడం వలన మైదానం పూర్తిగా అపరిశుభ్రంగా మారింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మైదానాన్ని శుభ్రం చేయాలి" అని ఆయన తెలిపారు.

స్థానికులు కూడా మైదానంలో పడేసిన చెత్త కారణంగా దుర్వాసన వస్తుండటంతో మానసిక, శారీరక ఇబ్బందులు ఎదురవుతున్నారని పేర్కొన్నారు. వైద్యుల ప్రకారం, చెత్తతో కలిగే వ్యాధులు, బ్యాక్టీరియా వ్యాప్తి, మలేరియా వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. స్థానికులు డిప్యూటీ కమిషనర్‌కి విజ్ఞప్తి చేసి, మైదానాన్ని వెంటనే శుభ్రం చేయించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు భవిష్యత్తులో ఇక్కడ చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ప్రజా మైదానాన్ని సురక్షితంగా ఉంచాలని ఆయన అభ్యర్థించారు.



## త్రినీటి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**చౌటుప్పల్ వార్త వేదిక సూర్య:**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని త్రినేటి పాఠశాలలో శుక్రవారం భోగి, సంక్రాంతి ,కనుమ పండుగల ప్రశస్తాన్ని తెలియజేయుటకై నృత్య ప్రదర్శన ,నాటకాలతో హరిదాసు గొబ్బెమ్మలు, ముగ్గులు, జంతువుల ప్రదర్శన, బొమ్మలకులు, గోదాదేవి కళ్యాణం ,అష్టలక్ష్మల వేషధారణ పంట పొలాల ప్రదర్శన నాట్లు వేయుట ,పొలం దున్నుట , కలుపుతీయుట ధాన్యం కోయుట ,నూర్పిడి చేయుట,,తూర్పాల పట్టుట రోకళ్లతో దంచుట ధాన్యం వేరు చేయుట ఇత్యాది ప్రదర్శనలతో, శిశు తరగతుల విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదిస్తూ ఫల, ధాన్య, పుష్పాలతో ,భోగి పండ్లు పోయుట ,భోగిమంటలను వెలిగించుట కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులతో నిర్వర్తించి కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్





ఉజ్జిని మంజుల విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు శివరాణి, మాలిక్ ,శ్రీవాణి ,శ్రీదేవి స్వప్ననీరజ మంజుల, జ్యోతి కొండమ్మ ,లక్ష్మీప్రియ ,ప్రీతి లోవకుమారి అంజలి, సుమలత ,చందన,స్వరూప ,భార్గవి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు











## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు "ఆత్మీయ సన్మానం.

**మోత్కూరు: జనవరి 09 ( వార్త వేదిక సూర్య):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు చేపట్టిన దేవినేని అరవింద రాయుడు కు కోక బి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ సభ్యులు చేతరాశి వెంకన్న , బుర్ర శ్రీనివాస్ గౌడ్, చిలకమర్రి బాబుచారి ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుషిపాక శ్రీకాంత్‌కు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆత్మీయ సన్మానం.

**మోత్కూరు: జనవరి 09 (వార్త వేదిక సూర్య):** స్థానిక ఎన్నికల్లో మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెంది బుషిపాక శ్రీకాంత్ 6వ,వార్డు సభ్యులు గా గెలుపొందడం పట్ల తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్



శుక్రవారం నాడు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.మండల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నేర్లకంటి మత్స్య గిరి, స్థానిక నాయకులు బుషిపాక గణేష్, నాగరాజు, బోనగిరి హరీష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ పోన్నెబోయిన మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు మండల ఇంచార్జి ఎంఈఓగా సత్య నారాయణ బాధ్యతలు స్వీకరణ

**మోత్కూరు : జనవరి 09 ( వార్త వేదిక సూర్య)**

మోత్కూరు మండలా విద్యాశాఖాధికారిగా (ఎంఈఓ ) మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న టి.సత్యనారాయణను ఇంచార్జి ఎంఈఓగా జిల్లా విద్యాశాఖ అధికారి సత్య నారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నాడు



స్థానిక ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాశాఖాధికారి టి సత్యనారాయణ పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంఈఓ బాధ్యత చేపట్టిన సత్యనారాయణ ను మాజీ సర్పంచులు గుర్రం లక్ష్మి నర్సింహ్మారెడ్డి, చేతరాశి అంజయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మండలంలో ఉన్న వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాల తో పాటు, ఎం. ఆర్ సి. లో పనిచేసే ఉద్యోగులు ఆయనను శాలువలతో ఘనంగా సన్మానించారు.

## 18న యాదగిరిగుట్టలో కవి సమ్మేళనం

**మోత్కూరు: జనవరి 09 ( వార్తా వేదిక సూర్య):** తెలంగాణ భాషా చైతన్య సమితి, ఎస్.ఎన్.వి.ఎస్ గోశాల సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18 ఆదివారం నాడు యాదగిరిగుట్ట లో కవి.సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ యాదాద్రి జిల్లా ఇంచార్జి కోమటి మత్స్యగిరి తెలిపారు. శుక్రవారం నాడు ఈ మేరకు ఇందుకు సంబంధించిన కవి సమ్మేళనం కర పత్రాలను మోత్కూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మత్స్య గిరి మాట్లాడుతూ



ఉమ్మడి నల్లగొండ, వరంగల్ మెదక్ సిద్ధిపేట జిల్లాల కవులు శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహస్వామి అంశం పై ఈ కవి సమ్మేళనం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కవి సమ్మేళనంలో నమోదు కోసం 9160607662, 8501005710 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్స్ కసి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రొఫెసర్ మసన చెన్నప్ప, శ్రీమాన్ గట్టు అరుంధతి రంగాచార్య స్వామి,డాక్టర్ రాధా కుసుమ, పి.బడేసాబ్, ప్రజ్ఞ రాజుతో పాటు రాష్ట్ర స్థాయి కవులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా చైతన్య సమితి ప్రతినిధులు మోత్కూరు బ్రహ్మచారి, చేతరాశి వెంకన్న, బయ్యని రాజు,,చొల్లేటి సోమేశ్, సజ్జనం మనోహర్, మర్రి ఆనందం, పానుగంటి సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**